# యెహోవా తాను ఎన్నుకున్న ప్రజలకు ధర్మశాస్త్రాన్నివ్వడం

హెబ్రీ ప్రజల చరిత్రలో దేవుడు ఏ యే కార్యాలు జరిగించాడో బైబిలు వివరిస్తుంది. కరవు బారినుంచి తప్పించుకొడానికి వారు ఐగుప్తు వెళ్లినప్పుడు(ఆది 42), దేవుడు వారి పట్ల శ్రద్ధ చూపాడు. అనంతరం, వారు మోషే నేతృత్వంలో ఐగుప్తు బానిసత్వం నుంచి విడుదల పొందడానికి దేవుడు వారికి సహాయం చేశాడు (నిర్గము 12-14). ఈ సంఘటనను జ్ఞాపకం చేసే పస్కా పండుగను నేటికీ యూదులు ఈచరిస్తుంటారు. దేవుని ఆశీర్వాదాలను ఆయన కాపుదలను జ్ఞాపకం వుంచుకోవడం దేవుని ప్రజల ఆరాధనలో ముఖ్య భాగం.

ఐగుప్తును విడిచిపెట్టిన ఇశ్రాయేలీయులు అరణ్యంలో సంచరిస్తున్నప్పుడు సీనాయి పర్వతం వద్ద దేవుడు మోషేతోనూ ఇశ్రాయేలీయులతోనూ ఒక ముఖ్యమైన నిబంధన చేశాడు (నిర్గము 19:1-2). దేవుడు వారికి వాగ్దానం చేసిన కనానులో వార ప్రవేశించక పూర్వం యిది జరిగింది. యిక్కడే దేవుడు మోషేకు ప్రజలకు ధర్మశాస్త్రాన్నిచ్చాడు. ఇశ్రాయేలీయుల ఆరాధనా పద్ధతులను వారి జీవితవిధానాన్ని నిర్దేశించే (నిర్గమ 20:2-17; ద్వితీ 5:6-21) పది ఆజ్ఞలు యితర ఉపదేశాలు ఈ దర్మశాస్త్రంలో వున్నాయి. మోషే ధర్మశాస్త్రం గురించి నిర్గమ 19-34 అధ్యాయాలు, లేవీయకాండము, ద్వితీయోపదేశకాండము కూడ వివరిస్తాయి . పది ఆజ్ఞలు అన్న చిన్న వ్యాసం కూడ చూడండి, పేజీ 258. దేవునికి ప్రజలు అర్పించవలసిన బలులు అర్పణల గురించి, వారు ఒకరు పట్ల ప్రవర్తించవలసిన విధానం గురించి కూడ కట్టడలు ఉపదేశాలు ఆజ్ఞలు ధర్మశాస్త్రంలో వున్నాయి. ఇశ్రాయేలీయులు ఆచరించే పండుగల గురించి నియామక దినాల గురించి, ఏ దైనా ఆజ్ఞను ఉల్లంఘిస్తే కలిగే పర్యవసానం గురించి కూడ ధర్మశాస్త్రం తెలియజేస్తుంది. ఇశ్రాయేలీయులకు ఈ ధర్యశాస్త్రమే సర్వస్వం గనుక వాస్తవానికి వారికి ప్రభుత్వంగాని లేక రాజ్యాంగంగాని అవసరం లేదు. ప్రజల ధర్మశాస్త్రానికి లోబడి జీవించినట్లయితేనే వారికి మేళ్లు కలుగుతాయని దేవుడు వాగ్దానం చేశాడు. వారు ధర్మశాస్త్రానికి లోబడకపోయినట్లయితే శిక్ష అనివార్యం (నిర్గమ 20:5,6; లేవీయ 25:14-16).